# ఇండియన్ పాలిటీ

## 73, 74 రాజ్యాంగ సవరణ చట్టాలు

**1.** కిందివాటిలో 1992 లో చేసిన 73 వ రాజ్యాంగ సవరణ చట్టంలోని లక్షణం కానిది?

1) గ్రామసభ
2) రెండంచెల వ్యవస్థ
3) రాష్ట్ర ఎన్నికల సంఘం
4) స్త్రీలకు సీట్లను రిజర్వు చేయడం

**2.** పంచాయతీలకు కింద పేర్కొన్న ఏ అధికారాలు ఉన్నాయి?

1) పన్నులు, సుంకాలు విధించడం, ఖర్చుపెట్టడం
2) పన్నులు విధించడానికి అధికారం లేదు
3) ప్రభుత్వం నుంచి గ్రాంటులు పొందడానికే అధికారం ఉంది
4) ప్రభుత్వ అనుమతి ప్రకారం పన్నులు, సుంకాలు, ఫీజులను విధించడం, వసూలు చేయడం, ఖర్చుపెట్టడం

**3.** స్థానిక ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు సరైన కారణం?

1) పాలనాపరంగా సౌలభ్యం కోసం
2) వికేంద్రీకరణ ఫలితంగా వచ్చింది
3) ప్రజాస్వామ్యాన్ని పునాదిగా కలిగింది
4) చారిత్రక అస్తిత్వం కలిగింది

**4.** ఆధునిక స్థానిక ప్రభుత్వాలు, ప్రాచీన స్థానిక ప్రభుత్వాలతో ఏ అంశాల్లో విభేదిస్తున్నాయి?

1) ప్రాతినిధ్య లక్షణాలు
2) ఎన్నుకునే స్వభావం
3) చట్టబద్ధ హోదా
4) వీటి ఏర్పాటును ప్రజల హక్కుగా భావించడం

**5.** 74 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పాటు చేసిన రాష్ట్ర ఆర్థిక సంఘం కింద పేర్కొన్న ఏ వ్యవస్థల నియమాలు, ఆర్థిక స్థితులను సమీక్షించడానికి ఉద్దేశించింది?

1) తహసిల్, జిల్లా
2) మున్సిపాలిటీలు, పంచాయతీలు
3) గ్రామసభ, కార్పొరేషన్
4) జిల్లా, రాష్ట్రం

**6.** కిందివాటిలో పంచాయతీరాజ్ సంస్థలు సమర్థంగా పనిచేయడానికి తోడ్పడే అత్యంత సముచితమైన, ప్రమాణాత్మకమైన సూచన ఏది?

1) చాలినన్ని అధికారాలు, వనరులు, బాధ్యతకు సంబంధించిన ఏర్పాట్లు చేయడం
2) ఎన్నికల్లో ఎక్కువమంది పాల్గొనడం, ఎక్కువ విధులు, అధికారాలు ఇవ్వడం
3) మిగులు నిధులు, ఎక్కువ విధులు, అధికారాలు ఇవ్వడం
4) నిర్మితిలో మార్పు రాజ్యాంగబద్ధ సశక్తీకరణ, శిక్షణ ఇవ్వడం

**7.** గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?

1) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది
2) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తుంది
3) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది
4) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉంది

**8.** గ్రామ పంచాయతీలో వార్డుల సంఖ్యను ఏ ప్రాతిపదికన నిర్ణయిస్తారు?

1) పంచాయతీ ఓటర్లు
2) పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ ఓటర్లు
3) పంచాయతీ జనాభా
4) పంచాయతీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లు

**9.** పంచాయతీరాజ్ సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వ్ చేసిన తర్వాత మిగిలిన స్థానాలకు ఎవరు పోటీ చేయొచ్చు?

1) ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందినవారు

2) ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతరులు

3) ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్నవారు

4) స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు

**10.** కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ఎలా జరుగుతుంది?

1) ప్రజలు ఎన్నుకుంటారు
2) కార్పొరేషన్ సభ్యులు ఎన్నుకుంటారు
3) ముఖ్యమంత్రి నియమిస్తారు
4) ప్రభుత్వం ద్వారా నియమితులవుతారు

**11.** పంచాయతీరాజ్ వ్యవస్థ....

1) స్థానిక ప్రభుత్వం
2) స్థానిక పాలన
3) స్థానిక స్వపరిపాలన
4) గ్రామీణ స్థానిక స్వపరిపాలన

**12.** 74 వ రాజ్యాంగ సవరణ ముఖ్య లక్షణాలేవి?

I) జనాభా ప్రాతిపదికన (మొత్తం జనాభాలో) ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు

II) అయిదు సంవత్సరాలకు ఒకసారి తప్పక ఎన్నికలు నిర్వహించడం

1) I మాత్రమే సరైంది
2) II మాత్రమే సరైంది
3) I, II సరికావు
4) I, II సరైనవి

**13.** పంచాయతీరాజ్‌పై 73 వ రాజ్యాంగ సవరణ కింది ఏ నిబంధనలను తప్పనిసరి చేసింది?

I) జిల్లా స్థాయి, మధ్యంతర స్థాయి పంచాయతీ ఛైర్మన్‌ల పరోక్ష ఎన్నిక

II) రద్దైన ఆరు నెలల్లోపు ఎన్నికలు

III) వెనుకబడిన వర్గాలకు సీట్ల రిజర్వేషన్

1) I, III
2) I, II
3) I, II, III
4) II, III

**14.** నూతన పంచాయతీరాజ్ చట్టంలో కొన్ని అధికారాలను రాష్ట్రాల విచక్షణకు వదిలేశారు. వాటిని గుర్తించండి.

1) సర్పంచి ఎన్నిక పద్ధతి
2) అధికారాల బదలాయింపు
3) స్థానిక శాసనసభ్యులకు ప్రాతినిధ్యం
4) పైవన్నీ

**15.** ఒక కళాశాల విద్యార్థి తన పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్నాడు. అతడి అభ్యర్థిత్వాన్ని ధ్రువీకరించాలంటే ఇతర నియమాలతోపాటు కింది ఏ నియమం అవసరం?

1) కళాశాల ప్రధానోపాధ్యాయుడి నుంచి అనుమతి పొంది ఉండాలి

2) రాజకీయ పార్టీ సభ్యుడై ఉండాలి

3) ఇతడి పేరు ఓటరు పట్టికలో ఉండాలి

4) భారత రాజ్యాంగానికి విశ్వాసంగా, బద్ధుడై ఉండటానికి అంగీకారం తెలపాలి

**16.** పంచాయతీరాజ్ 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రతిపాదించని అంశమేది?

1) గ్రామీణ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని అంచెల్లో 30% సీట్లను మహిళా అభ్యర్థులకు రిజర్వ్ చేయడం.

2) పంచాయతీరాజ్ సంస్థలకు నిధులను కేటాయించడానికి రాష్ట్రాలు ఆర్థిక సంఘాలను ఏర్పాటు చేయాలి.

3) పంచాయతీరాజ్ వ్యవస్థలో వెనకబడినవారికి ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే అధికారంలో కొనసాగడానికి అనర్హుడిగా ప్రకటించాలి.

4) పంచాయతీరాజ్ సంస్థల్లో సభ రద్దయితే లేదా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రద్దు చేసినా, 6 నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి.

**17.** ఒక నిర్దిష్ట జిల్లాలోని పంచాయతీ వినియోగించుకోగల పన్నులను, సుంకాలను నిర్ధారించే సూత్రాలను రాష్ట్ర గవర్నరుకు సిఫారసు చేసే సంస్థ?

1) జిల్లా ప్రణాళికా కమిటీ
2) రాష్ట్ర ఆర్థిక సంఘం
3) రాష్ట్ర ఆర్థిక మంత్రిత్వశాఖ
4) రాష్ట్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖ

**18.** కింది వివరణలను పరిశీలించండి.

I) భారత రాజ్యాంగంలోని IXవ భాగంలో పంచాయతీ అంశాలను పొందుపరిచారు. దీన్ని 73 వ రాజ్యాంగ సవరణ చట్టం, 1992 ద్వారా చేర్చారు.

II) భారత రాజ్యాంగంలో IXA భాగంలో మున్సిపాలిటీల అంశాలను పొందుపరిచారు. 243Q ప్రకరణం ప్రకారం రెండు రకాల మున్సిపాలిటీలు ఉంటాయి. అంటే ప్రతి రాష్ట్రంలో ఒక మున్సిపల్ కౌన్సిల్, ఒక మున్సిపల్ కార్పొరేషన్

పైవాటిలో ఏది సరైంది?

1) I మాత్రమే
2) II మాత్రమే
3) I, II సరైనవి
4) I, II సరికావు

**19.** పంచాయతీరాజ్‌పై అశోక్‌మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధానమంత్రి ఎవరు?

1) ఇందిరా గాంధీ
2) మొరార్జీదేశాయ్
3) చరణ్‌సింగ్
4) వి.పి. సింగ్

**20.** ప్రజాస్వామ్యం, అభివృద్ధిపై పంచాయతీరాజ్ సంస్థల పునరుజ్జీవనానికి 1986 లో రాజీవ్‌గాంధీ ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. ఆ సంఘం అధ్యక్షుడెవరు?

1) సర్కారియా
2) రాజ్‌మన్నార్
3) జి.వి.కె. రావు
4) ఎల్.ఎం. సింఘ్వీ

**21.** 1996 పెసా (PESA) చట్టం ఏర్పాటుకు సిఫారసు చేసిన కమిషన్ ఛైర్మన్ ఎవరు?

1) బి.డి. శర్మ
2) దిలీప్‌సింగ్ బూరియా
3) హర్షమాండల్
4) అరవింద్ నేతమ్

**22.** అశోక్‌మెహతా కమిటీ దేనికి అధిక ప్రాధాన్యం ఇచ్చింది?

1) గ్రామసభ
2) మండల పంచాయతీ
3) తాలూకా పంచాయతీ సమితి
4) జిల్లాపరిషత్

**23.** ఏ కమిటీ సిఫారసుల మేరకు మనదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు?

1) బల్వంత్‌రాయ్ మెహతా
2) అశోక్ మెహతా
3) డాక్టర్ ఇక్బాల్ నారాయణ్
4) జీవ్‌రాజ్ మెహతా

**24.** భారతదేశంలో సామాజిక అభివృద్ధి కార్యక్రమాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1952 అక్టోబరు 2
2) 1957 అక్టోబరు 2
3) 1959 అక్టోబరు 2
4) 1961 అక్టోబరు 2

**25.** పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడానికి రూపొందించిన కేంద్ర పథకం?

1) మణిశంకర్ అయ్యర్ పంచాయతీ అభివృద్ధి పథకం
2) ప్రధానమంత్రి పంచాయతీ సశక్తీకరణ అభియాన్
3) రాజీవ్‌గాంధీ పంచాయతీ సశక్తీకరణ అభియాన్
4) మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం

**26.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ఏ సంవత్సరంలో నివేదికను సమర్పించింది?

1) 1952
2) 1953
3) 1957
4) 1959

**27.** పంచాయతీరాజ్‌పై ఏర్పాటు చేసిన కమిటీలను వాటి కాలక్రమంలో అమర్చండి.

A) జి.వి.కె. రావు కమిటీ
B) సంతానం కమిటీ
C) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ

1) A, B, C
2) B, C, A
3) C, A, B
4) B, A, C

**28.** కిందివాటిలో ఏ ప్రకటనలు (స్టేట్‌మెంట్స్) సరైనవి?

A) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీని 1957 లో నియమించారు

B) అశోక్ మెహతా కమిటీ 1978 లో తన నివేదికను సమర్పించింది

C) జి.వి.కె. రావు కమిటీ 1985 లో తన నివేదికను సమర్పించింది

D) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ 1986 లో తన నివేదికను సమర్పించింది

1) A, B, C　　2) A, B, D　　3) A, B, C, D　　4) A, D

**29.** బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ ప్రకారం జిల్లా కలెక్టర్ తప్పకుండా ......

1) జిల్లా పరిషత్‌కు ఆవల ఉండాలి　　2) ఓటుహక్కు లేని జిల్లాపరిషత్ సభ్యుడు

3) ఓటుహక్కు ఉన్న జిల్లాపరిషత్ సభ్యుడు　　4) జిల్లా పరిషత్ ఛైర్మన్

**30.** సరైన కోడ్‌ను ఎంపిక చేసుకుని మొదటి పట్టికలోని అంశాలను రెండో పట్టికలోని అంశాలతో జతపరచండి.

| పట్టిక-1 | పట్టిక-2 |
|---|---|
| A) 73 వ రాజ్యాంగ సవరణ చట్టం | I) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ |
| B) 74 వ రాజ్యాంగ సవరణ చట్టం | II) రాష్ట్ర ఆర్థిక సంఘం |
| C) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ | III) మున్సిపల్ కౌన్సిళ్లు |
| D) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ | IV) పంచాయతీరాజ్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| 1) | II | III | IV | I |
| 2) | II | III | I | IV |
| 3) | III | II | I | IV |
| 4) | III | II | IV | I |

**31.** మొదటి జాబితాను రెండో జాబితాతో జతచేయండి.

| జాబితా-1 | జాబితా-2 |
|---|---|
| A) జి.వి.కె. రావు | I) పంచాయతీరాజ్ కమిటీ |
| B) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ | II) ప్రజాస్వామ్య అభివృద్ధి కోసం పంచాయతీరాజ్ సంస్థల పునరుత్తేజం |
| C) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ | III) గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన కోసం ప్రస్తుత పాలన నిర్మాణాలు |
| D) అశోక్ మెహతా కమిటీ | IV) సమాజ అభివృద్ధి కార్యక్రమం, జాతీయ విస్తరణ సేవ |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| 1) | IV | III | I | II |
| 2) | IV | III | II | I |
| 3) | III | IV | II | I |
| 4) | III | IV | I | II |

**32.** కింది కమిటీలను పనికాలపు క్రమంలో చేర్చి, సరైన కోడ్‌ను గుర్తించండి.

A) అశోక్ మెహతా కమిటీ　　B) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ

C) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ　　D) జి.వి.కె. రావు కమిటీ

E) సీహెచ్. హనుమంతరావు కమిటీ

1) A, B, E, C, D　　2) A, C, B, D, E　　3) B, A, E, D, C　　4) D, B, A, C, E

**జవాబులు**

1-2; 2-4; 3-3 ; 4-4 ; 5-2 ; 6-3; 7-2; 8-3; 9-2; 10-2; 11-4; 12-4; 13-2; 14-4; 15-3; 16-3; 17-2; 18-1; 19-2; 20-4; 21-2; 22-2; 23-1; 24-1; 25-3; 26-3; 27-4; 28-3; 29-4; 30-2; 31-3; 32-3.

- షేక్ పీర్ సాహెబ్